# ప్రజాస్వామ్య హక్కుల్ని అణిచివేసేందుకే జీవో నెం 1

## జీవో కాపీని దగ్ధం చేసిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర - విశాఖ: రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న ప్రతిపక్ష పార్టీల గొంతు నొక్కేందుకు రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నెం.1 అప్రజాస్వామికమని సీపీఐ ఆధ్వర్యంలో గురువారం విశాఖ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన నిర్వహించి, జీవో నెంబర్ 1 ప్రతిని దగ్ధం చేశారు. సీపీఐ విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నాటి అణిచివేత విధానాలు దుర్మార్గమని దుయ్యబట్టారు. ర్యాలీలు, రోడ్ షోలు, సభలు, సమావేశాలకు నిరాకరిస్తూ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 1ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన జీవో ముఖ్యమంత్రికి వర్తించదా? అని ప్రశ్నించారు. ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి తప్ప అసలు సభలే నిషేధించడం సరికాదని అన్నారు. ప్రజాస్వామ్యం, భావ ప్రకటన స్వేచ్ఛ, ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల సభలు, సమావేశాలు, నిరసన ప్రదర్శనలు నిర్వహించే హక్కు దేశ పౌరులందరికీ ఒకేలా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మరోలా ఉంటున్నాయని అన్నారు. ఈ జీఓను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఎ.విమల, ఎస్‌కె రెహ మాన్, జి.రాంబాబు, వై.రాంబాబు, పి.గోవిందు, ఎస్.నాగ భూషణం, ఎ.దేముడమ్మ, ఎస్.ఆసిరినాయుడు, ఎ.ఆదినారా యణ, ఎ.రవి, బి.చిరంజీవి, సిహెచ్ కాసుబాబు, ఎం.శ్రీనివా సరావు, వి.నల్లయ్య, యు.నాగరాజు, సిహెచ్ భాగ్య పాల్గొన్నారు.

# తులసీరావు భౌతికకాయానికి ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర - యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి విశాఖ డెయిరీ చైర్మన్ అడారి తులసీరావు భౌతికకాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సీఎం వెంట మంత్రులు బొత్స సత్యనారాయణ, గుడివాడ అమర్నాథ్, బూడి ముత్యాలనాయుడు, టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, స్థానిక ఎమ్మెల్యే యూ.వి.రమణమూర్తి రాజు (కన్నబాబు), పెందుర్తి ఎమ్మెల్యే అదీప్ రాజు, ఎమ్మెల్సీ వరద కళ్యాణి తదితరులు ఉన్నారు. కాగా, విశాఖ డైరీ చైర్మన్ అడారి తులసిరావు (85) బుధవారం సాయంత్రం కన్నుమూశారు. ఆయన కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. 30 ఏళ్లుగా విశాఖ డైరీ చైర్మన్‌గా ఉన్నారు. ఆయనకు భార్య, కుమార్తె ఇద్దరు కుమారులు ఉన్నారు. కుమార్తె పిల్లా రమాకుమారి యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్‌గా ఉండగా, కుమారుడు ఆనంద్ కుమార్ విశాఖ డైయిరీ వైస్ చైర్మన్ గా, విశాఖ పశ్చిమ నియోజకవర్గం వైసీపీ ఇన్‌ఛార్జ్‌గా కూడా ఉన్నారు. ఆయన మృతికి సంతాపంగా యలమంచిలి టీడీపీకి చెందిన మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ అయిన పప్పల చలపతిరావు తులసీరావు పార్థీవ దేహానికి నివాళులర్పించడంతో పాటుగా పాడె కూడా మోసి తులసీరావుపై ఆయనకున్న అభిమానాన్ని చాటుకున్నారు.

# చంద్రబాబు ఆదరణ చూసి తప్పుడు జీవో: వంగలపూడి అనిత

విశాలాంధ్ర - యస్.రాయవరం: టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు వస్తున్న ఆదరణ చూసి ప్రభుత్వం తప్పుడు జీవో ఇచ్చిందని రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత అన్నారు. గురువారం మండలంలో అడ్డురోడ్డులో పార్టీ కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. ప్రజా సమస్యలు పరిష్కరిం చడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. చంద్రబాబు నాయుడు గత కొద్ది సంవత్స రాలుగా కుప్పం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి తన నియోజకవర్గం పర్యటన వస్తే జీవో పేరుతో ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, మాజీ ఎంపీపీ వై.వినోద్ రాజు, టిడిపి మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, నక్కపల్లి టిడిపి అధ్యక్షుడు కె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నాడు-నేడు నిధులు దుర్వినియోగం చేస్తే సహించం

## పిఎంయూ సూపరింటెండెంట్ ఇంజనీర్ కుంచ జనన

విశాలాంధ్ర - మంచింగిపుట్టు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపడుతున్న నాడు-నేడు పనుల నిధులు దుర్వినియోగానికి పాల్పడితే సహించేది లేదని పిఎంయూ సూపరింటెండెంట్ ఇంజనీర్ కుంచ జనన ప్రకాష్‌రావు స్పష్టం చేశారు. గురువారం ఆయన ముంచంగిపుట్టు మండలంలో ఆకస్మికంగా పర్యటించారు. మండలంలో గల దారవల్లి, కరిముక్కిపుట్, నందిమెట్ట, చెరువు పాకల పెదగూడ, కిలగాడ కెజిబివి పాఠశాల, కోడపుట్-బి పాఠశాలలను సంద ర్శించారు. నాడు-నేడు 2వ విడతకు సంబంధించిన రికార్డులు రిజిస్టర్‌లను ఆయన పరిశీ లించారు. నాడు నేడు పనుల్లో తలెత్తుతున్న సాంకేతిక సమస్యలను ఎలా అధిగమించాలో పలు పరిష్కార మార్గాలను హెచ్‌ఎంలకు ఆయన వివరించారు. ఈ తనిఖీల్లో మండల ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీర్ అబ్దుల్ జబ్బర్, విద్యాశాఖ అధికారి చెల్లయ్య, సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ వరున్ ఉపాధ్యాయులు కామేష్, శ్రీను, సీఆర్పీలు ఎస్.గౌరీ శంకర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - భీమునిపట్నం: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో విశాలాంధ్ర 2023 క్యాలెండర్ను ఆర్డీవో సన్నిగొమ్ముల భాస్కర్ రెడ్డి, భీమిలి తహ శీల్దార్ కె.వేణుగోపాల్, విశాలాంధ్ర విశాఖ ఎడిషన్ మేనేజర్ సిహెచ్ రామకృష్ణ, విశాలాంధ్ర భీమిలి జోన్ ఇన్చార్జ్ పుల్లేటికుర్తి రవికుమార్‌ల చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ విశాలాంధ్ర పత్రిక నైతిక విలువలు పాటిస్తూ మంచి వార్తలు ప్రచురిస్తూ పత్రికా ప్రపంచంలో ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. తహశీల్దార్ మాట్లాడుతూ విలేకర్ల ద్వారా అనేక సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరి స్తున్నామని అన్నారు. విశాలాంధ్రకు మంచి వార్తలు సేకరిస్తూ సంస్థకు సహకరిస్తున్న భీమిలి విలేకరి సుత్తి శ్రీనును ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర అకౌంటెంట్ గంగాధర్, విలేకర్లు రోకళ్ళ రాజాసూర్య నారాయణ, రౌతు నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట: రంగు రంగులతో ప్రచురించబడిన విశాలాంధ్ర 2023 క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి జగతా శ్రీనివాస్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు బందుల సుబ్బలక్ష్మి, మండల కార్యదర్శి వెలుగుల అర్జున్ రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పోలవరపు అప్పలరాజు, బందుల నాగేశ్వరరావు, కట్టా వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురం గ్రామ మండల కార్యాలయంలో

విశాలాంధ్ర దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖులు మాట్లాడుతూ 1951లో స్థాపించబడ్డ విశాలాంధ్ర ప్రస్థానం నేటికీ కొనసాగడం అభినందనీయమని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మజ్జి సోమేశ్, నక్క లక్ష్మణరావు, మహిళా నాయకురాలు సర్వసిద్ధి శ్రీలక్ష్మి, నాయకులు ఉరుకుటి మహేష్, ఉరుకుటు పైడిరాజు, డేవిడ్, బాలకృష్ణ, సిపిఐ సీనియర్ నాయకులు నూనెల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తుగ్లక్ పాలనకు స్వస్తి పలకాలి

## టీడీపీ మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి

విశాలాంధ్ర - సీలేరు: రాష్ట్రంలో తుగ్లక్ పాలనకు 2024 ఎన్నికల్లో స్వస్తి పలకాలని టీడీపీ మాజీ ఎమ్మెల్యే, పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ గిడ్డి ఈశ్వరి అన్నారు. గురువారం జీకేవీధి మండలం ధారకొండ, గుమ్మిరేవుల పంచాతీల్లో కొంగపాకల, నేలజర్త, రాళ్ళగెడ్డ గ్రామాల్లో నిర్వహించిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి హాజరైన ఆమె కొంగపాలకులు గ్రామంలో బహిరంగ సభలో మాట్లాడుతూ ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి పిచ్చి తుగ్లక్ పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. చంద్రబాబు పరిపాలన ఎప్పుడొస్తోందని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ప్రజల్లో చంద్రబాబునాయుడుకి రోజురోజుకి పెరుగుతున్న ఆదరణను ఓర్వలేకే బహిరంగ సభలకు అనుమతులు లేదంటూ ఆంక్షలను విధిస్తున్నారని, జిఒ నెంబరు 1ని తీసుకొచ్చి ఆంక్షలను పెడుతున్నారని ఆరోపించారు. చంద్రబాబునాయుడు సొంత నియోజకవర్గంలో కూడా తిరగకూడదని ఆంక్షలు పెడుతున్నారన్నారు. ఈ సందర్భంగా దుప్పులవాడకు చెందిన బీజేపీ నాయకురాలు విజయలక్ష్మీతో పాటు పలువురు టీడీపీలో చేరారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి కె.వెంకటశ్రీనివాసరావు, జీకేవీధి మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, అరకు పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ పార్టీ బిసి సెల్ అధికార ప్రతినిధి నక్కా తిరుమలరావు, సీనియర్ నాయకులు కృష్ణ, ముక్కలి మహేష్, సన్యాసిరావు, వల్లీప్రసాద్, చిటికెల రాము, మాదుగుల పాపారావు, చంద్రకళ, చిరుపల్లి మన్మధరావు, చిరుపల్లి సన్యాసయ్య, పొట్టయ్య, రాము, పోతురాజు, ముక్తి తదితరులు పాల్గొన్నారు.

# నగర సుందరీకరణకు మొదటి ప్రాధాన్యత

## కమిషనర్ రాజాబాబు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: సుందర విశాఖ నగరాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దడమే ప్రధాన కర్తవ్యమని జీవిఎంసి కమిషనర్ పి.రాజాబాబు తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఫిషింగ్ హార్బర్ నుండి జోడుగుళ్ళపాలెం వరకు అదనపు కమిషనర్లు వై.శ్రీనివాసరావు, డాక్టర్ వి.సన్యాసి రావు, చీఫ్ సిటీ ప్లానర్ సురేష్‌తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ నగర సుందరీకరణకే మొదటి ప్రాధాన్యత ఇస్తామని అన్నారు. బీచ్ రోడ్‌లో పారిశుద్యం, భూగర్భ డ్రైనేజి, పార్కుల అభివృద్ధి, రోడ్లు, కాలువలు, ఫుట్ పాత్‌ల మరమ్మతులు, పెయింటింగ్‌లు, ప్రజా మరుగుదొడ్ల శుభ్రత మొదలైన పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్‌ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ శివ ప్రసాద్, పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, డిసిపి, ఉప కార్యనిర్వాహక ఇంజినీర్, సహాయక ఇంజినీర్, తదితరులు పాల్గొన్నారు.

# సింహగిరిపై చందన దీక్షలు విరమణ

విశాలాంధ్ర - సింహాచలం: సింహాద్రిపై కొలువుతీరిన వరాహ లక్ష్మీనరసింహ స్వామివారి చందనదీక్షల విరమణ (తిరుముడి) కార్యక్రమం సోమవారం జరిగింది. చందన స్వాములకు దీక్ష విరమణ సందర్భంగా ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి వి.త్రినాధరావు ప్రత్యేక ఏర్పాట్లు చేయించారు. చందన స్వాములు దీక్షను బూని సోమవారం ఇరుముడి కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఆలయ. ఏఈఓ నరసింహరాజు, పర్యవేక్షకులు వి.శ్రీనివాసరావు, త్రిమూర్తులు, పి.నరసింగరావు అంతరాలయ ప్రవేశం కల్పించి దర్శనం, అన్నప్రసాద వితరణ చేయించారు. తరువాత స్థానాచర్యులు టిపి రాజగోపాలాచార్యులు ఆలయ ప్రాశస్త్యాన్ని వివరించారు.

# రాజ్యాంగాన్ని కాలరాస్తున్న వైసీపీ

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: స్వార్థ రాజకీయాల లబ్ధి కోసం వైసిపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని కాలరాస్తుందని స్థానిక టీడీపీ నాయకులు విమర్శించారు. స్థానిక మండల కేంద్రంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం కళ్లకు నల్ల బ్యాడ్జీలను కట్టుకొని ప్రతిపక్షాలు చేపట్టే బహిరంగ సభ, పర్యటనలను అడ్డుకట్ట వేసేందుకు తెచ్చిన చీకటి జీవో 1నీ వెంటనే ఉపసహరించుకోవాలని నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ కోశాధికారి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు సుబ్బారావు, టిఎన్‌టియూసి ప్రధాన కార్యదర్శి స్వామి, మండల అధ్యక్షుడు సుబ్బారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ ఎంపీపీ ధర్నారావు, మాజీ బ్యాంక్ చైర్మన్ భాస్కరరావు పాల్గొన్నారు.

# విరివిరిగా విరాళాలు ఇవ్వండి: సీపీఐ

విశాలాంధ్ర - పాడేరు: సీపీఐ విరాళాల సేకరణ ముమ్మరంగా పాడేరు పట్టణంలో జరిగింది. సీపీఐ పార్టీకి విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పి.సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ పేద, బడుగు, బలహీన వర్గాల వారి కోసం నిరంతరం పోరాటం చేస్తున్న పార్టీ సీపీఐ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పాడేరు మండల కార్యదర్శి కూడ రాధాకృష్ణ, సిపిఐ పార్టీ నాయకులు మువ్వల లక్ష్మణరావు, అమర్, చంటిబాబు, రాజశేఖర్, సుందర్ దొర, కె.సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను నెరవేర్చిన ఏకైక ప్రభుత్వం వైసీపీ

విశాలాంధ్ర - చింతపల్లి: ప్రతిపక్ష హోదాలో పాద యాత్రలో చేసిన వాగ్దానం మేరకు హామీలను నెరవేర్చి పెన్షన్‌ను దఫదఫాలుగా పెంచారని అల్లూరి జిల్లా అధ్యక్షు రాలు, పాడేరు నియోజకవర్గ శాసనసభ్యురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక ఎంపీడీవో లాలం సీతయ్య అధ్యక్షతన మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటుచేసిన నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆమెతోపాటు స్థానిక ఎంపీపీ అనూష దేవి, జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య, ఏఎంసీ చైర్పర్సన్ జైతి రాజులమ్మ, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత పాల్గొన్నారు.

జీకేవీధి: ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుల్లి భాగ్యలక్ష్మీ అన్నారు. గురువారం జికేవీధి మండల కేంద్రంలో వైయస్సార్ పెన్షన్ వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో కొత్తగా మంజూరైన 600 పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కిముడు శివరత్నం, మార్కెట్ యార్డ్ చైర్మన్ జైతు రాజులమ్మ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఇర్మియ, ఎంపిపి బోయిన కుమారి, వైస్ ఎంపీపీలు నూతన దేవుడు, చప్పగడ్డ ఆనంద్, పిఎసిఎస్ చైర్మన్ వన్నూర్ ప్రసాద్, బీసీ సెల్ అధ్యక్షుడు సత్యనారాయణ, వైసిపి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యాబోధన అందించాలి

## జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్

విశాలాంధ్ర - చోడవరం : చోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న లెర్నింగ్ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రాం మరియు టీచింగ్ ఎట్ రైట్ లెవెల్ కార్యక్రమాలపై ఒకరోజు శిక్షణా కార్యక్రమాన్ని అనకాపల్లి జిల్లా ఉప విద్యాశాఖాధికారి ప్రేమ్‌కుమార్ గురువారం సందర్శించారు. మండలంలోని ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు , సీఆర్పీలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. విద్యార్థుల ప్రగతి, వెనకబడుతున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఉప విద్యాశాఖాధికారి ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రీసోర్సు పర్సన్లు (బైలపూడి ప్రధానోపాధ్యాయులు) వి.వి.గిరి, డైట్ లెక్చరర్ లు వ్యవహరించగా, ఎం.ఈ.ఒ. పర్యవేక్షించారు.

# జెడ్సీకి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర - కొమ్మాది: మధుర వాడ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు జోన్2 కమి షనర్ కె.కనక మహాలక్ష్మిని మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలు వాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి చిత్ర పటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు అద్దంకి సాంబ శివరావు, సలహాదారులు బోల్లు కృష్ణారావు, అధ్యక్షులు సీరపు సత్యన్నారాయణ, కార్యదర్శి బాలుపాత్రో, కోశాధికారి సునీల్ కుమార్, పోలి మాటీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు నాగోతి నర్సినాయుడు, సహాయ కార్యదర్శి సాయి గునరంజన్, సభ్యులు రాజారావు, శ్రీకాంత్, సంతోష్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు మెడికల్ క్యాంప్

విశాలాంధ్ర - ఆనందపురం: విశాఖ వెబ్ జర్నలిస్ట్ వెల్ఫేర్ అసోసి యేషన్, ఏబీ గ్రూప్, ఓయస్‌జి ఫౌండేషన్, విబి హ్యూమానిటీ ఫౌండేషన్ సౌజన్యంతో మెడికవర్ హాస్పిటల్, శంకర్ మఠం రోడ్ వీ డెంటల్, విజన్ ట్రీ ఐ హాస్పిటల్ సహకారంతో జర్నలిస్టులకు మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. బిపి, షుగర్, గుండె సంబంధిత వ్యాధులు, కేన్సర్ నిర్ధారణ పరీక్షలు అలాగే దంత సమస్యకు సంబంధించి తనిఖీలు చేపట్టారు. ఏబీ గ్రూప్ చైర్మన్ డాక్టరేట్ అవార్డు గ్రహీత యం స్వరూప్ విచ్చేసి క్యాంపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వీజేఎఫ్ ప్రెసిడెంట్ గంటల శ్రీను బాబు, సభ్యులు రామకృష్ణ, శివ దళాయి, వెంకట్, భార్గవ్ వంశీ పాల్గొన్నారు.

# జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - కోటవురట్ల: మండలంలో అమలవుతున్న జగనన్న గృహ నిర్మాణాలను వేగవంతం చేసి సకాలంలో పూర్తి చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో హౌసింగ్ అధికారులు, సిబ్బందితో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రతిరోజు తమ గ్రామాల్లో అమలవుతున్న జగనన్న కాలనీల నిర్మాణ పనులను పరిశీలించి ఎప్పటికప్పుడు లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్డీ ప్రేమ్ సాగర్, హౌసింగ్ ఏఈ జగదీశ్వరరావు, హౌసింగ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# 11న మండల పరిషత్ సమావేశం

విశాలాంధ్ర - నాతవరం: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 11వ తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. ఎంపిపి సాగిన లక్ష్మణరావు అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు హాజర వుతారని, సంబంధిత శాఖల అధికారులు తగు సమాచారంతో రావాలని తెలిపారు.

# ముందే వచ్చిన సంక్రాంతి పండగ: ఎమ్మెల్యే చెట్టి

విశాలాంధ్ర - హుకుంపేట: ఈ నెల నుంచి పింఛను పెంపు, అర్హులైన లబ్ధిదారులకు కొత్త పింఛను మంజురు కావడంతో అవ్వతాతలకు, వితంతువు, వికాలంగులకు ముందే సంక్రాంతి పండగ ప్రారంభమైందని అరుకు ఎమెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గురువారం స్థానిక ఎంపిడీవో కార్యాలయం వద్ద ఎంపిడీవో వెంకటరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని నూతనంగా 335 మంది లబ్ధిదారులకు కొత్త పించను మంజురైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, జిల్లా వ్యవసాయ సలహమండలి సభ్యులు ఎం.విశ్వేశ్వరరావు, సర్పంచులు సత్యవతి, ఈశ్వరమ్మ, సాంబ, ఎంపీటీసీలు కె.నాగరాజు, మండల సీనియర్ నాయకులు శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# 27వ ఇండియన్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలు

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: 27వ ఇండియన్ నేషనల్ పవర్ లిఫ్టింగ్ బెంజ్ ప్రెస్, డెడ్ లిఫ్ట్ ఛాంపియన్షిప్ 2022-2023 పోటీలు ఆంధ్ర కేసరి కళ్యాణ మండపంలో ఏపీ స్టేట్ పవర్ లిఫ్టర్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు అండిబోయిన అప్పారావు, మరల భాస్కర రావు ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. నేషనల్ పవర్ లిఫ్టర్స్ ఫెడరేషన్ అధ్యక్ష కార్యదర్శులు రామ్నాథ్ సింగ్, లియో పీటర్, నేషనల్ అఫీషియల్స్ న్యాయవాది అండి బోయిన లక్ష్మి విచ్చేశారు. 18 రాష్ట్రాల నుండి సుమారు 800 క్రీడాకారులు విచ్చేసి పోటీలలో పాల్గొంటున్నారు. ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, అధ్యక్షులు కేఎస్‌ఎన్ గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యూసి అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వరరావు, రామాంజనేయులు, కె.వి.భాస్కర్, సిహెచ్‌వి సత్యనారాయణ, సిహెచ్ వెంకటేశ్వరరావు, టిఎస్ఎన్ జోగారావు, కడవల ఈశ్వరరావు, మల్లెల సూర్యనారాయణ, కడవల నాయుడు, గెద్దాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

విశాలాంధ్ర - కె.కోటపాడు: గ్రామంలో పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని మండలంలోని లంకవానిపాలెం సర్పంచు వేచలపు దొరబాబు అన్నారు. ఆ గ్రామంలో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు, ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయుటకు ప్రజలందరూ సహకరించాలన్నారు. గ్రామంలో ఇప్పటికే ప్రధానమంత్రి జల జీవన్ పథకంలో ఇంటింటికి మంచినీళ్లు ఇచ్చే కార్యక్రమంలో కొళాయిలు ఏర్పాటు చేయబడు తున్నాయన్నారు. గ్రామ సభలో నూతనంగా మంజూరైన పింఛన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఉప సర్పంచ్ కొరుపోలు లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఎర్ర పాత్రుడు, సచివాలయ కార్యదర్శి భాగ్యలక్ష్మి, వెల్ఫేర్ అసిస్టెంట్ సందు పాల్గొన్నారు.

# జీవో-1 ప్రతులను దగ్ధం చేసిన టీడీపీ

విశాలాంధ్ర - పెందుర్తి: వైసీపీ ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన జీవో-1 ప్రతులను మండల టీడీపీ నాయకులు పెందుర్తి కూడలిలో గురువారం ఉదయం దగ్ధం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కరకదేముడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, సీనియర్ నేతలు రెడ్డి నారాయణరావు, కోరుబిల్లి సుందర్‌రావు, 94వ వార్డు కార్పొరేటర్ బల్ల శ్రీనివాసరావు, వేగి పరమేశ్వరరావు సహ నియోజకవర్గ ముఖ్య నాయకులందరూ పాల్గొని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం జీవోప్రతులను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. లోకేష్ పాదయాత్రను అడ్డుకునేందుకు కుట్ర జరుగుతోందని విమర్శించారు.

# 40 లక్షలు రుణాలు పంపిణీ

విశాలాంధ్ర - గోపాలపట్నం: స్వయం ఉపాధితోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని రాష్ట్ర యువశక్తి అవార్డు గ్రహీత, మహిళ సంఘ సమాఖ్య గౌరవాధ్యక్షులు నందవరపు సోములు అన్నారు. గ్రేటర్ విశాఖ 92వ వార్డు పద్మనాభ నగర్‌లో పద్మ నగర్ మహిళా సేవా సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా సంఘ సభ్యులకు బ్యాంకు వారు మంజూరు చేసిన 40 లక్షల రూపాయలను, ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయలు చొప్పున 20 మందికి నందవరపు సోములు అందజేశారు. దేశాభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని వారికి స్వయం సమృద్ధి సాధించుటలో సాంకేతిక నైపుణ్యంపై అవగాహన ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు కె.కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా

# వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలుగా మత్స్యరాస వెంకటలక్ష్మి

విశాలాంధ్ర - జి.మాడుగుల: వైసీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షురాలిగా మత్స్యరాస వెంకటలక్ష్మి ఎన్నిక అవడంతో పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి మత్స్యరాస బాలరాజు కుమార్తె వెంకట లక్ష్మి డాక్టర్ వృత్తిలో ఉంటున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మత్స్య రాస వెంకట గంగరాజు (బుజ్జి), మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతుల అభీష్టం మేరకే భూములు రీ సర్వే

విశాలాంధ్ర - మాకవరపాలెం: శెట్టిపాలెం గ్రామంలో రైతులు కోరిన విధంగానే భూముల రీసర్వే చేపడతామని తహశీల్దార్ ప్రసాదరావు తెలిపారు. గత ఏడాది నవంబర్‌లో శెట్టిపాలెంలో రీ సర్వే పనులు చేపడుతుండగా స్థానిక సర్పంచ్ అల్లు రామునాయుడుతో పాటు రైతులు అడ్డుకున్నారు. ఈ నేపథ్యంలోనే తహశీల్దార్ ప్రసాదరావు గ్రామసభ నిర్వహించి రైతుల అభీష్టం మేరకు రీ సర్వే చేపడతామన్నారు.

VMRDA
VISAKHAPATNAM METROPOLITAN REGION DEVELOPMENT AUTHORITY
'e' Procurement Tender Notice
VMRDA invites the following Tender on 'e'-Procurement Platform

| Sl. No | Tender Notice Nos. | ECV in Rs. | Last Date & Time |
|---|---|---|---|
| 1 | 09/2022-23/EE-III/VMRDA, Dt. 03-01-2023 (2nd Call) | Rs.14,96,000/- | 18-01-2023 -3.30 P.M |
| 2 | 25/2022-23/SE/EE-III/VMRDA, Dt. 04-01-2023 | Rs.1,74,17,321/- | 18-01-2023 -3.30 P.M |
| 3 | 10/2022-23/EE-III/VMRDA, Dt. 04-01-2023 (2nd Call) | Rs.15,48,912/- | 19-01-2023 -3.30 P.M |
| 4 | 14/2022-23/EE-III/VMRDA, Dt. 04-01-2023 (2nd Call) | Rs.17,79,400/- | 19-01-2023 -3.30 P.M |
| 5 | 15/2022-23/EE-III/VMRDA, Dt. 04-01-2023 (2nd Call) | Rs.10,70,830/- | 19-01-2023 -3.30 P.M |

For details Logon to www.apeprocurement.gov.in
Sd/-Metropolitan Commissioner, VMRDA

విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు



## బాధితులకు చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - యలమంచిలి: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గురువారం సీఎం పర్యటన నేపథ్యంలో యలమంచిలిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న బాధితులు కలిశారు. తక్షణమే వారి వైద్యానికి సహకరించాలని కలెక్టర్‌ని సీఎం ఆదేశించారు. యలమంచిలికి చెందిన కొండమంచి వాణి, ఎస్.రాయవరం మండలం సైతారు పేట గ్రామానికి చెందిన కలగా శివాజీలకు మెరుగైన వైద్యాన్ని అందించేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.లక్ష చొప్పున జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి మంజూరు చేసిన చెక్కులను అనకాపల్లి ఆర్డీవో ఏ.జి.చిన్ని కృష్ణ గురువారం యలమంచిలి తాసిల్దార్ కార్యాలయంలో బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రాణి అమ్మాజీ లబ్ధిదారులు ఉన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర - దుంబ్రిగూడ: గర్భిణీలకు, బాలింతలకు ప్రభుత్వం అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం పొందాలని స్థానిక ఎంపీపీ బాక ఈశ్వరి చెప్పారు. మండలంలోని సోవ్వ పంచాయతీ పరిధిలోనున్న దేవుడువలస, మాలివలస, ఓడియా వలస గ్రామాలు గల అంగన్వాడి కేంద్రాలను ఆమె గురువారం సందర్శించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ గర్భిణులు బాలింతలు చిన్నారులకు ప్రభుత్వ అందించే పౌష్టికాహారాన్ని సక్రమంగా అందించాలని నిర్వాహ కులకు ఆమె సూచించారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికారాన్ని వినియోగించుకోవాలని గిరిజన గర్భిణీలకు బాలింతలకు చిన్నారులకు ఆమె సూచించారు. అనంతరం ఎంపీపీ చేతుల మీద గా పౌష్టికారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బాకా సింహాచలం నర్సింగరావు మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంధులకు అక్షర ప్రదాత లూయిస్ బ్రెయిలీ

విశాలాంధ్ర - రావికమతం: మండలంలో గల మేడివాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లూయిస్ బ్రెయిలీ 214వ జయంతి వేడుకలను గురువారం ప్రధానోపా ధ్యాయురాలు ఎం.జయలక్ష్మి, ప్రత్యేక ఉపాధ్యా యులు మహాలక్ష్మి నాయుడు, జగన్నాథ నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయలక్ష్మి మాట్లాడుతూ ప్రపంచంలోని అంధులందరికీ అక్షర జ్ఞానాన్ని ప్రసాదించిన అక్షరధాత, అపర మేధావి లూయిస్ బ్రెయిలీ అని అన్నారు. లూయిస్ బ్రెయిలీ జయంతిని పురస్క రించుకొని మేడివాడ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మరియు దివ్యాంగ విద్యార్థులకు కలిపి వ్యాసరచన పోటీలు, చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వాటిలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు జయలక్ష్మి, గణిత మరియు సోషల్ ఉపాధ్యాయులు అప్పలనాయుడు, విశ్వనాథం చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమం లో ప్రత్యేక ఉపాధ్యాయులు మహాలక్ష్మి నాయుడు,జగన్నాథనాయుడు, అప్పలనాయుడు, ఎం.కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలపై అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

విశాలాంధ్ర - పాయకరావుపేట రూరల్: మంత్రి గుడివాడ అమర్నాథ్‌పై జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ చేసిన వ్యాఖ్యలను వైసిపి మండల ఎస్సీ సెల్ ప్రెసిడెంట్ బోడపాటి గోవింద్, వైసిపి మండల బూత్ కన్వీనర్ కాకాడ కృష్ణ తీవ్రంగా ఖండించారు. మండల ంలోని రాజవరం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ ఇతరులపై ఆరో పణలు కాకుండ, రాజకీయంగా ఎదిగేందుకు ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ కుటుంబం గురించి మాట్లాడే అర్హత బోడపాటి శివదత్‌కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, కూంద్రపు శ్రీను, చంటి, కృష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీ తెలుగులో బింబిసార సినిమా, చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి సీరియల్ ప్రసారం

విశాలాంధ్ర - విశాఖ సిటీ: జీ తెలుగు ఛానల్‌లో బింబిసార సినిమాను వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ప్రసారం చేయబోతున్నామని, అదే విధంగా ఈ సినిమాను జనవరి 8, 2023 సాయంత్రం 6 గంటలకు ప్రసారం చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. అదే విధంగా చిరంజీవి లక్ష్మీ సౌభాగ్యవతి అనే సీరియల్‌ను జనవరి 9 సోమవారం నుంచి శనివారం వరకు మధ్యాహ్నం 2.30లకు ప్రసారం అవుతుందన్నారు.

## బలియాగూడలో పశు వైద్య శిబిరం

విశాలాంధ్ర - ముంచింగిపుట్టు: మండలంలో గల భరడ పంచాయతీ బలియాగూడ గ్రామంలో పశు వైద్యాధికారి కె.భాస్కరరావు ఆధ్వర్యంలో పశు వైద్య శిబిరం నిర్వహించారు. అదే గ్రామానికి చెందిన కోడా, మొంగ్లా అనే రైతుకు చెందిన పశువులకు పరీక్షలు చేశామన్నారు. ఆవు పేడలను పరీక్షలు చేశారు. పశువులకు మందులు పంపిణీ చేశామని పశు వైద్యాధిధికారి భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నబ్బో, సిబ్బంది ధర్మారావు, రాము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర - పద్మనాభం: విద్యుత్ మరమ్మత్తులు కారణంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసురావు సూచనల మేరకు శుక్రవారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా జరగదని కార్యనిర్వాహక ఇంజనీర్ జన్మోహన్‌రావు అన్నారు. ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 4.00 గంటల వరకు విద్యుత్తు సరఫరా అంతరాయం కలుగుతుందన్నారు. సిర్లపాలెం, పాంద్రంగి, మునివానిపేట, అనంతవరం, గంధవరం, కోవడ, పెంట, పథకోవడ, దేవరపాలెం, ప్లాల్లపాలెం, బోని, రౌతలపాలెంలో సరఫరా వుండదన్నారు.

## వీధిలైట్లు ఏర్పాటు

విశాలాంధ్ర - ఎటపాక: ఎటపాక మండలం పురుషోత్తపట్నం గ్రామపంచాయతీ పరిధిలో స్థానిక సర్పంచ్ బుద్ధా ఆదినారాయణ ఆధ్వర్యంలో సర్పంచ్, గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకటరామిరెడ్డి కరెంటు లైన్ మెన్ అక్బర్, సచివాలయ లైన్మెన్ నాగార్జునతో కరెంటు తీగలకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించి స్తంభాలకు పాత దీపాలను తొలగించి కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ గుమస్తా కొండపల్లి నాగేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద సంస్థల సేవలు అమోఘం

విశాలాంధ్ర - చింతూరు: మొతుగూడెం మండలం ఒడియా క్యాంప్, ఇంతుకూరువాగు గిరిజన గ్రామంలో ఐటీసీ పరిధిలో వై డి ఓ, మాతృభూమి సేవా సంఘం, ఎస్ పి యూత్ సోసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రగ్గులు పంపిణీలో ఎస్ఐ సత్తిబాబు పాల్గొన్నారు. స్వచ్ఛంద సంస్థల సేవలు అమోఘమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వై డి ఓ సి ఇ ఓ కృష్ణ, యూత్ సొసైటీ అధ్యక్షురాలు ప్రవళిక, సభ్యులు శ్రీను, పోలీస్ సిబ్బంది పాల్గుణి తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర - హుకుంపేట: మండల కేంద్రంలో గల ప్రధాన రహదారులలో రాళ్లగడ్డ వద్ద స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో ముమ్మర తనిఖీలు గురువారం నిర్వహించారు. ఎక్కడ కక్కడ వాహనాలను ఆపి తనిఖీలు చేసి వాహనదారుల వద్ద బండి కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్ లు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనుమానితుల కోసం, అలాగే గంజాయి రవాణా దారుల గురించి, త్రిబుల్ రైడింగ్, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా నడుపుతున్న వారు గురించి విస్తృతంగా వాహనాలు తనిఖీ చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. 11 మందికి ఫైన్ కూడా వేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మంటలను అదుపు చేసిన పీఎం పాలెం ట్రాఫిక్ పోలీసు

విశాలాంధ్ర - పీఎం పాలేం: జీవీఎంసీ జోన్ 2 పరిధిలోని 6వ వార్డ్ శిల్పారామ్ ప్రక్కన ఉన్న మెకానిక్ దుకాణంలో విద్యుత్ షార్టుసర్క్యూట్‌తో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. వెంటనే స్థానికులు ఫైర్ ఇంజన్‌కి తెలియపరచగా అగ్ని మాపక సిబ్బంది ఆలస్యంగా రావడంతో స్థానిక ట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్ తన ప్రాణాలు పణంగా పెట్టి మంటలు అదుపులోకి తెచ్చారు. ఈ సందర్భంగా పలువురు ట్రాఫిక్ కానిస్టేబుల్ భాస్కర్ ను అభినందించారు.

## బ్రిడ్జి నిర్మాణ పనులు పరిశీలన

విశాలాంధ్ర - జి.మాడుగుల: జి.మాడుగుల మండలం పెదలువ్వాసింగి పంచాయితీలో కోటి 95 లక్షల రూపా యలతో నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణ పనులను సూపర్ సర్పంచ్ వైసీపీ సీనియర్ నాయకులు కొండపల్లి సత్యనారా యణ, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసి దొర, రవికుమార్ పరిశీ లించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కన్వీనర్లు జి.పం దుదొర, వి.రవణబాబు, ఈశ్వర్ పడాల్, సీనియర్ నాయ కులు కర్రిపడాల్, అలగం వార్డు సభ్యుడు ప్రకాష్‌రావు, ఇంజనీరింగ్ సిబ్బంది జెఈ సంతోష్, ఉమా, వెంకట్ పాల్గొన్నారు.

## జగనన్నతోనే గ్రామాల అభివృద్ధి

విశాలాంధ్ర - హుకుంపేట: గిరిజన ప్రాంతంలో మారుమూల గ్రామలభివృద్ధి "జగనన్న పాలనతోనే సాధ్యం అవుతుందని అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బాగంగా గురువారం మండలంలోని గత్తుం పంచాయితీ కేంద్రంలోని స్థానిక నాయకులతో కలిసి పర్యటించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులంతా కలిసి ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. గ్రామంలో 138 గడపలకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలపై గిరిజనులకు వివరించారు. గ్రామల్లో సీసీ రోడ్లు, డ్రైనేజి సమస్యలు తీర్చేందుకు కృషి చేస్తోందన్నారు. ఇప్పటికే అనేక గ్రామల్లో డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులు ప్రారంబించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కూడా రాజుబాబు, వీఆర్వో కే సింహాచలం, స్థానిక సర్పంచ్ పాడి పోతురాజు ఎంపీటీసీ కొండమ్మ, మండల సీనియర్ నాయకులు ఓంటుబు శామ్యూల్, సింహాచలం గ్రామస్తులు ఎం శోభన్, భీమ్ నాయుడు, సచివాల సిబ్బంది, వాలంటీర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# వీఎమ్మార్డీఏ ప్లాట్‌లకు విశేష స్పందన

విశాలాంధ్ర - విశాఖ : వీఎమ్మార్డీఏ లే అవుట్‌లలో 46 ప్లాట్‌లకు ఈ నెల 3, 4 తేదీల్లో ఈ - వేలానికి మంచి స్పందన లభించిందని జాయింట్ కమిషనర్ వి.రవీంద్ర, కార్యదర్శి టి. వేణుగోపాల్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కనీస ధరపై పది నుంచి 110 శాతం హెచ్చు ధరకు ప్లాట్లు అమ్ముడయ్యాయని తెలిపారు. కూర్మన్నపాలెం లేఅవుట్ లోని ప్లాట్ లకు కనీస ధర 35000 నిర్ణయించగా ఒక ప్లాట్ 71000, మరో ప్లాట్ 70 వేల 700 కు అమ్ముడయ్యాయని చెప్పారు. కుమ్మరిపాలెం లే అవుట్ లోని ప్లాట్లకు కనీస ధర 13000 నిర్ణయించగా గరిష్టంగా 27 వేల రెండు వందల రూపాయలకు కొనుగోలు చేశారని తెలిపారు. వి ఎం ఆర్ డి ఏ లే అవుట్లలో మిగిలిన ప్లాట్లను గుర్తించి దశలవారీగా విక్రయిస్తున్నామని, అందులో భాగంగా ఈనెల మూడో తేదీన 22, 4వ తేదీన 24 ప్లాట్లను ఈ - కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ - వేలం నిర్వహించామని చెప్పారు. మూడో తేదీన 22 ప్లాట్‌లకు 14 ప్లాట్‌లకు 14 కోట్ల 37 లక్షల 76 వేల తొమ్మిది వందల తొంబై ఆరు రూపాయలు ఆదాయం వచ్చిందని చెప్పారు. నాలుగు ప్లాట్ లకు సింగిల్ బిడ్ వచ్చాయని, నాలుగు ప్లాట్ లకు ఒక్క బిడ్ రాలేదని తెలిపారు. నాలుగో తేదీన 24 ప్లాట్లకు ఈ వేలం నిర్వహించగా, తొమ్మిది ప్లాట్లకు 8 కోట్ల 75 లక్షల 12 వేల ఐదు రూపాయలు ఆదాయం వచ్చిందని చెప్పారు మూడు ప్లాట్ లకు సింగిల్ బిడ్ దాఖలు కాగా 12 ప్లాట్ లకు ఒక్క బిడ్ కూడా దాఖలు కాలేదని తెలిపారు.

# మ్యూజియం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయండి

విశాలాంధ్ర - చింతపల్లి : మండలంలోని తాజంగి లో గిరిజన స్వాతంత్ర్య సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులను కేంద్ర గిరిజన వ్యవసాయ మంత్రిత్వ శాఖ ఉప కార్యదర్శి మైథిలి గురువారం పరిశీలించారు. కేంద్రం తన వాటాగా 15 కోట్ల రూపాయలు, రాష్ట్రం నుంచి 20 కోట్ల రూపాయల నిధులతో ఈ మ్యూజియం నిర్మాణానికి వెచ్చిం చాల్సి ఉందన్నారు. ఐటీడీఏ సహకారంతో లంబ సింగి, తాజంగి గ్రామాల మధ్య డైరీ ఫారానికి చెందిన 22 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించిందన్నారు. అల్లూరి జిల్లా చింతపల్లి మండలం లంబసింగి, తాజంగి గ్రామాల మధ్యలో జరుగుతున్న మ్యూజియం నిర్మాణ పనులపై ఆమె ఆరా తీశారు. ఇప్పటివరకు జరిగిన పనులు, మంజూరు చేసిన నిధులపై వివరాలను గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ శ్రీనివాస్‌ను అడిగి తెలుసుకున్నారు. మ్యూజియం నిర్మాణం విషయంలో క్షేత్రస్థాయిలో జరిగిన పనులకు సంబంధించి ఇప్పటివరకు జరిగిన పనులకు బిల్లులను సమర్పిస్తే తాము మరో ఐదు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ ఈఈ డి వి ఆర్ ఎం రాజు, డి ఈ చాణిక్య, కాఫీ ఏడి అశోక్ పాల్గొన్నారు.

# చీకటి జీవో నెంబరు 1ను తక్షణమే రద్దు చేయాలి

విశాలాంధ్ర - నాతవరం: జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన చీకటి జిఒ నెంబరు 1ను తక్షణమే రద్దు చేయాలని మాజీ మంత్రి, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి మండలంలో గునుపూడి గ్రామంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ వైసిపి నాయకులకు తొత్తులుగా పని చేస్తూ టీడీపీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతున్న పోలీసులను భవిష్యత్‌లో వదిలేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాతవరం మండల పార్టీ ప్రెసిడెంట్ నందిపల్లి వెంకటరమణ, అనకాపల్లి జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు, జిల్లా మహిళా కార్యదర్శి, నర్సీపట్నం జెడ్పీటీసీ సుకల రమణమ్మ, మాజీ ఎంపీపీలు సింగంపల్లి సన్యాసిదేముడు, పారుపల్లి కొండబాబు, నేతల విజయ్ కుమార్ తదింతరులు పాల్గొన్నారు.

## ప్రతి రూపాయికి లెక్క నిరూపిస్తే ప్యానెల్-2 నుండి తప్పుకుంటాం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం: శుక్రవారం సాయంత్రం లోపు ఫౌండర్ ప్యానెల్‌గా చెప్పుకుంటున్న వారు సభ్యులు నుంచి వసూలు చేసిన ప్రతి రూపాయికి లెక్కలు నిరూపించగలిగితే తమ ప్యానెల్ ఎన్నికల నుండి తప్పుకుంటామని పానెల్ 2 సభ్యులు సవాల్ విసిరారు. మహాత్మ జ్యోతిరావు పూలే యునైటెడ్ ఓబీసీ పానెల్ 2 అభ్యర్థిలను గెలిపించాలని ఆ ప్యానల్ నాయకులు బి.అప్పారావు కోరారు. అంబేద్కర్ కళాక్షేత్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో నామినేటెడ్‌గా ఉన్న ప్యానల్ సభ్యులు ఏమాత్రం సభ్యులకు జవాబుదారితనంగా లేకపోవడం వల్ల సభ్యులు రాజ్యాంగపరమైన హక్కులు కోల్పోయారని అన్నారు. సభ్యుల వద్ద నుంచి వసూలు చేసిన సొమ్ముకు ఎలాంటి జవాబుదారి తనం లేకపోవడంతో ఆ సొమ్ము వృధా అయినట్లు భావిస్తున్నామన్నారు. తమ ప్లానెలను గెలిపించినట్లయితే ప్లాంట్ పరిరక్షణ పోరాటంలో ముందుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అభ్యర్థి ముసురు శ్రీనివాసరావు, కోశాధికారి అభ్యర్థి ఉండవల్లి శ్రీనివాసరావు, వై ఎల్ నాయుడు, ఆర్.వి.నారాయణ, కోయిలాడ శ్రీనివాసరావు, కొండతాల రామకృష్ణ, శశి భూషణ్, దొమ్మట అప్పారావు దొమ్మేటి, జి ఆర్ కె నాయుడు, డి కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరగనివ్వం

విశాలాంధ్ర - అనంతగిరి: హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరగనివ్వమని, ప్రభుత్వం వెనక్కి తగ్గాలి లేదా ఉద్యమం ఉధృతం చేస్తామని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, ఎస్టీ, ఎస్సీ సెల్ మాజీ సభ్యులు సివేరి అబ్రహం అన్నారు. అరకు నియోజకవర్గం అనంతగిరి మండలం పెదకోట పంచాయతీ రీగుపాలెం పవర్ ప్రాజెక్ట్ కట్టడానికి వైసిపి ప్రభుత్వం పూనకోవడాన్ని వ్యతిరేకించారు. అనంతరం రేగుపాలెం నుండి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం జరిగే స్థలం వరకు ఆదివాసుల ఐక్యత వర్ధిల్లాలి పవర్ ప్రాజెక్ట్ కట్టే నిర్ణయం వైసిపి ప్రభుత్వం విరమించుకోవాలని ముందుకు సాగారు. కార్యక్రమంలో మాజీ అధికార ప్రతినిధి జొగులు,మాజీ వైస్ జెడ్పీ చైర్మన్, రాష్ట్ర ఎస్టీ సెల్ ఆర్గనైజర్ సెక్రటరీ సాగర సుబ్బారావు, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి బాకురు వెంకటరమణ రాజు, అరకు పార్లమెంట్ మహిళ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పెరుమల నిర్మల, అరకు పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి నేగెల సుందర్ రావు, దారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, పెదకొట మాజీ సర్పంచ్ జంపరంగి దేములు, మాజీ ఎంపీటీసీ దురియ నూకరాజు, వైస్ సర్పంచ్ నరేంద్ర, టీడీపీ సీనియర్ నాయకులు బిడ్డ లక్ష్మణ్, కిముదు కళరాజు, అప్పలకొండ తదతరులు పాల్గొన్నారు.

# వలసల నివారణకు ఉపాధి పనులు

## ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ

విశాలాంధ్ర - పాడేరు: ఉపాధి హామీ జాబ్ కార్డు కలిగిన ప్రతీ గిరిజన కుటుంబానికి ఉపాధి పనులు కల్పించి వలసలను నివారించాలని ఐటీడీఏ పీఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు. ఐటీడీఏ కార్యాలయం గాం గంటందొర వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి నిర్వహించిన సమావేశంలో మాట్లా దారు. జాబ్ కార్డులు కలిగి ఉండి పనులు కల్పించని గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులు కల్పించాలని ఆదేశించారు. జూనియర్ కళాశాలలు, పాఠవాలలో చేపట్టిన మన బడి నాడు పనులు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పథకంలో పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, సామాజిక ప్రాంతాలలో మునగ మొక్కలు నాటాలని సూచిం చారు. తాగు నీటి సమస్యలు తలెత్తకుండా జల జీవన్ మిషన్ పనులు పూర్తి చేయడానికి గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇంజనీరింగ్ అధికారులు దృష్టి పెట్టాలన్నారు. పెదబయలు మండలం దిగువ కుమడలో 30 మంది పిల్లలు ఆధార్ కార్డులు లేక పాఠశాలలకు రావడం లేదని, ఆధార్ ఎన్రోల్ చేసి చైల్డ్‌ఇన్ఫోలో నమోదు చేయాలని విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డిఇఓ డా.పి. రమేష్, గిరిజన సంక్షేమ శాఖ ఇఇలు డివిఆర్ఎం రాజు, రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు, పంచాయతీ రాజ్ ఇఇ టి. కొండయ్యపడాల్, ఇఇ బాబు, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఇఇ లీలా కృష్ణ, డిఇ ప్రకాష్ ఎటిడబ్ల్యూ ఓఎల్.రజని, ఎంఇఓ సరస్వతి, తదితరులు పాల్గొన్నారు.

### మిస్ అండ్ మిసెస్ ఇండియా క్వీన్ ఆఫ్ ఆర్ట్స్ -2022 పోటీల్లో

# తెలుగు అమ్మాయి సత్తా

## చిన్నిపిల్లి గాయత్రికి క్వీన్ ఆఫ్ ఆర్ట్స్ (ఈస్ట్), బ్యూటీ విత్ బ్రెయిన్స్ అవార్డు

విశాలాంధ్ర - కొమ్మాది: ఢిల్లీ వేదికగా డిసెంబరు 22 (2022)లో జరిగిన 'మిస్ అండ్ మిసెస్ ఇండియా క్వీన్ ఆఫ్ ఆర్ట్స్ -2022' పోటీల్లో తెలుగు అమ్మాయి చిన్నిపిల్లి గాయత్రి సత్తా చాటింది. ఎయిరో లామ్ ఫ్లెక్స్‌బాండ్ ఆధ్వర్యంలో ఇండియా వైడ్ నిర్వహించిన సీజన్-5 పోటీలలో ఈస్ట్ జోన్ నుంచి విశాఖకు చెందిన చిన్నిపిల్లి గాయత్రి ప్రతిభ కనబర్చింది. సుమారు 200 మంది పాల్గొన్న ఈ పోటీల్లో 50 మందిని ఎంపిక చేయగా అందులో గాయత్రి అవార్డులను సొంతం చేసుకోవడం అభినందనీయం. భారతదేశ వ్యాప్తంగా నిర్వహించిన ఈ పోటీల్లో ఒకే ఒక తెలుగు అమ్మాయిగా గాయత్రి నిలవడం హర్షించదగ్గ విషయం. ఇంతటి విజయం సాధించడంతో కుటుంబ సభ్యులు, ఆత్మీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అవార్డులు మరెన్నో పొందాలని, గాయత్రి ఎంచుకున్న రంగంలో రాణించాలని ఆకాంక్షించారు.

# ఫించన్లు పంపిణీ చేసిన ముమ్మన

విశాలాంధ్ర - పెందుర్తి: జీవీఎంసీ 95వ వార్డు వరలక్ష్మినగర్‌లో అవ్వ, తాతలకు, నూతనంగా మంజూరైన పింఛన్లను 56 మంది లబ్దిదారులకు స్థానిక కార్పొరేటర్ ముమ్మన దేముడు గురువారం పంపిణీ చేసారు. అనంతరం లబ్దిదారులతో కలిసి సీఎం జగన్మోహన్ రెడ్డి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో ఎపిడిఒ వై. శ్రీరామ్, సిఒ అరుణ్ కుమార్, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మార్కెటింగ్ డైరెక్టర్ అయిత ఎర్రయ్య, రాపర్తి మాధవ రావు,స్టేట్ యూత్ జనరల్ సెక్రెటరీ మనలత జోబ్ దాస్(చిన్ని) 95వ వార్డు యువజన విభాగం అధ్యక్షులు చిప్పల చందు, కంచిబోయిన సంతోష్, బొడ్డు దేవుడుబాబు, గంట్ల నర్సింహామూర్తి ఆర్పీలు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు. అలాగే జీవీఎంసీ 97 వార్డులో వైసిపి ఇన్చార్జి గంట్ల వెంకట లీలావతి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.

## గ్లకోమా వ్యాధిపై అవగాహన వారోత్సవాలు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: కిమ్స్ ఐకాన్ ఆసుపత్రిలో గ్లకోమా వ్యాధిపై అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆ ఆసుపత్రి కన్సల్టెంట్ ఆప్తాల్మాలజిస్ట్ ఫాకో సర్జన్ డాక్టర్ కె.వి.ఎన్. ఆర్.సంధ్య తెలిపారు. గ్లకోమా/నీటి కాసులు వ్యాధి ఒక దీర్ఘకాలికమైన, అంధత్వానికి దారితీసే వ్యాధి అని ఈ వ్యాధి గురించి సాధారణమైన ప్రజలలో అవగాహన లేదన్నారు. ఈ వ్యాధి మొదలవుతున్న దశలో కనుక మనం తెలుసుకుంటే, అంధత్వాన్ని నివారించుకోవచ్చునన్నారు. ఈ వ్యాధి ఉన్న వారిలో ప్రథమంగా ప్రక్కచూపు త్రగ్గడం మొదలై క్రమంగా పూర్తి చూపు కోల్పోయే అవకాశాలు ఉన్నాయని చెప్పారు.

## అడ్డగోలు జీవో రద్దు చేయాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: ప్రతిపక్ష నేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటించకుండా పోలీసులు అడ్డుకోవడంపై గురువారం ఉదయం విలేకరుల సమావేశంలో తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడికక్కడ టిడిపి నేతలు, కార్యకర్తలపై లాఠీచార్జ్ చేయటానికి వారు ఏమైనా ఆర్థిక నేరస్థుల మరి హంతకులా అని ప్రశ్నించారు?. రోడ్ షోలు ప్రదర్శనలు నిషేధించే జీవోని అడ్డం పెట్టుకొని చంద్రబాబును గంటకు పైగా రోడ్డుపైనే నిలపడం అప్రజాస్వామికమని రామ్ పేర్కొన్నారు. రాజ్యాంగం ప్రజలను కలుసుకునేందుకు, ప్రచారం చేసుకునేందుకు, ర్యాలీలు చేసుకునేందుకు హక్కులు కల్పించిందని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్ యాత్రను అడ్డుకోవడానికి జీవో తీసుకొచ్చారని ప్రజలు భావిస్తారని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే హైకోర్టులో సవాల్ చేస్తామని రామ్ హెచ్చరించారు.

## జీవో-1 కు వ్యతిరేకంగా నేడు కాంగ్రెస్ ఆందోళన

విశాలాంధ్ర - పెందుర్తి: వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగా తీసుకువచ్చిన జీవో-1కు వ్యతిరేకంగా పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద గల డాక్టర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, అనకాపల్లి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ షఫీ ఉల్లా తెలియజేశారు. ప్రజాస్వామ్యవాదులందరూ ఈ పోరాటంలో పాల్గొనాలని షఫీ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య మనుగడకు పెను విఘాతం కలిగించే ఈ జీవోను ఉపసంహరించుకునే దాకా కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## అవయవదానంపై అవగాహనకు 5,500 కి.మీ.యాత్ర ప్రారంభం

విశాలాంధ్ర/విశాఖపట్నం: ప్రజల కలలు, ఆకాంక్షలను పరిరక్షించాలనే తన ఉద్దేశానికి అనుగుణంగా, ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ తన 3 వారాల అవయవ దాన ప్రచార కార్యక్రమాన్ని హైదరా బాద్‌లో ప్రారంభించింది. జిందగీ ఎక్స్ ప్రెస్ అని పిలవబడే ఒక రకమైన రిలే మారథాన్‌ను ప్రారంభించడం ద్వారా, ఈ జీవిత బీమా సంస్థ దేశవ్యాప్తంగా దాదాపు 5,500 కిలోమీటర్లు పర్యటించనుంది. అవయవ దానంపై అవగాహన పెంచడానికి, తమ అవయవాలకు సంబంధించి సరైన ఎంపిక చేసుకోవడంలో ప్రజలకు సహాయపడటానికి -అవయవాలు అందించడాన్ని కొనసాగించండి- అనే సందేశాన్ని అందిస్తుంది. వరుసగా 4వ సంవత్సరం ఈ జీవిత బీమా సంస్థ తన అవగాహన ప్రయత్నాలను పెంపొందించడానికిగాను 1997 నుండి భారతదేశ అవయవ దానం తీరుతెన్నులను మెరుగుపరచడానికి పనిచేస్తున్న ఎన్జీఓ మోహన్ ఫౌండేషన్‌తో కలసి పనిచేస్తోందని ఎడెల్ వైజ్ టోకియో లైఫ్ ఇన్సూరెన్స్ ఎండీ, సీఈఓ సుమిత్ రాయ్ తెలిపారు.

## ఆడారి తులసీరావు మృతి తీరని లోటు

విశాలాంధ్ర- చోడవరం : విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి తులసీరావు మృతి తీరని లోటు అని వైకాపా శ్రేణులు అన్నారు. స్ధానిక ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సూచనల మేరకు గోవాడ పాల కేంద్రం వద్ద మార్కెట్ కమిటీ ఛైర్మన్ యేడువాక సత్యారావు ఆధ్వర్యంలో వైకాపా నేతలు, పాడి రైతులు కలసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లా నర్సింగరావు, బేరా సత్యారావు, ఏడువాక నాగేశ్వరరావు, డి.శ్రీను, ముత్యాలునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## గుంట గన్నెలలో ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరం

విశాలాంధ్ర దుంబ్రిగూడ: మండలంలోని గుంట గనుల పంచాయతీ సచివాలయం పరిధిలోని స్థానిక వైద్య సిబ్బంది గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వివిధ రకాల వ్యాధిగ్రస్తులైన 65 మంది గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారిని టి. ప్రేమ, 104 వైద్యాధికారి సిద్ధార్థ, పిహెచ్ఎన్ రత్నం, హెచ్వీటి పద్మ, హెల్త్ అసిస్టెంట్ రవీంద్ర, ఏఎన్ఎం సుబ్బలక్ష్మి,104 డేటా ఆపరేటర్ రాకేష్ డ్రైవర్ జగదీష్, ఆశా కార్యకర్తలు సిఎస్డబ్ల్యులు తదితరులు పాల్గొన్నారు.